# ప్రపంచ ప్రార్థనోత్సవాలు–2024

**స్తుతి**—దేవుడు గొప్పవాడు: ప్రముఖుడు, అందరి మీదను అధిపతి, స్వభావములో మరియు శ్రేష్ఠతలో చెప్పుకోదగినంత ఉన్నతమైనవాడు, విశేషమైన మహనీయత, ఔన్నత్యము, శక్తి, బలము, గొప్పతనము కలిగినవాడు.

యెహోవా, భూమ్యాకాశములయందుండు సమస్తమును నీ వశము; మహాత్మ్యమును పరాక్రమమును ప్రభావమును తేజస్సును ఘనతయు నీకే చెందుచున్నవి; యెహోవా, రాజ్యము నీది, నీవు అందరిమీదను నిన్ను అధిపతిగా హెచ్చించుకొని యున్నావు

**1 దినవృత్తాంతములు 29:11**

ఆకాశమందే గాని భూమి యందే గాని నీవు చేయు క్రియలను చేయగల దేవు డెవడు? నీవు చూపు పరాక్రమమును చూపగల దేవుడెవడు? **ద్వితీయోపదేశకాండము 3:24**

యెహోవా మహాత్మ్యముగలవాడు ఆయన అధికస్తోత్రము నొందదగినవాడు ఆయన మహాత్మ్యము గ్రహింప శక్యము కానిది.

**కీర్తనలు 145:3**

మీ మనో నేత్రములు వెలిగింప బడినందున, ఆయన మిమ్మును పిలిచిన పిలుపువల్లనైన నిరీక్షణ యెట్టిదో, పరిశుద్ధులలో ఆయన స్వాస్థ్యముయొక్క మహిమైశ్వర్యమెట్టిదో, ఆయన క్రీస్తునందు వినియోగపరచిన బలాతిశయమునుబట్టి విశ్వసించు మన యందు ఆయన చూపుచున్న తన శక్తియొక్క అపరి మితమైన మహాత్మ్యమెట్టిదో, మన ప్రభువైన యేసుక్రీస్తుయొక్క దేవుడైన మహిమ స్వరూపియగు తండ్రి, తన్ను తెలిసికొనుటయందు మీకు జ్ఞానమును ప్రత్యక్షతయునుగల మనస్సు అనుగ్రహించునట్లు, నేను నా ప్రార్థనలయందు మిమ్మునుగూర్చి విజ్ఞాపన చేయుచున్నాను. ఆయన ఆ బలాతిశయముచేత క్రీస్తును మృతులలోనుండి లేపి, సమస్తమైన ఆధిపత్యముకంటెను అధికారముకంటెను శక్తికంటెను ప్రభుత్వముకంటెను, ఈ యుగమునందు మాత్రమే గాక రాబోవు యుగము నందును పేరుపొందిన ప్రతి నామముకంటెను, ఎంతో హెచ్చుగా పరలోకమునందు ఆయనను తన కుడిపార్శ్వ మున కూర్చుండబెట్టుకొనియున్నాడు. **ఎఫెసీయులకు 1:17-21**

**పాపములు ఒప్పుకొనుట**—దేవా, నీ కృపచొప్పున నన్ను కరుణింపుము నీ వాత్సల్య బాహుళ్యముచొప్పున నా అతిక్రమములను తుడిచివేయుము. **కీర్తనలు 51:1**

**కృతజ్ఞతలు చెల్లించుట**—నీ వాక్కునుబట్టి నీ యిష్టానుసారముగా ఈ ఘనకార్యములను జరిగించి నీ దాసుడనగు నాకు దీని తెలియజేసితివి. కాబట్టి దేవా యెహోవా, నీవు అత్యంతమైన ఘనతగలవాడవు, నీవంటి దేవుడొకడును లేడు; మేము వినిన దానినంతటిని బట్టి చూడగా నీవు తప్ప దేవుడెవడును లేడు. **2 సమూయేలు 7:21-22**

## విజ్ఞాపన:

**మన బిడ్డలకొరకు**

ప్రభువా, – నీవలన బలమునొంది ధైర్యముతో లేచుదురుగాక – ప్రాణము మరియు వారి సమస్తము ప్రభువును ఘనపరచును గాక! యెహోవా స్తోత్రార్హక్రియలను, ఆయన బలమును ఆయన చేసిన ఆశ్చర్య కార్యములను దాచకుండ – వారి పిల్లలకు రాగల తరములో పుట్టబోవు పిల్లలకు దానిని వివరించుదురు గాక **(కీర్తనలు 138:3, లూకా 1:46, కీర్తనలు 78:4)**

**తప్పిపోయిన వారికొరకు**—అదేమనగా యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు. **రోమీయులకు 10:9**

**విద్యార్థుల కొరకు**—అయినను తన మహా పరాక్రమమును ప్రసిద్ధి చేయుటకై ఆయన తన నామమునుబట్టి వారిని రక్షించెను.

**కీర్తనలు 106:8**

**ఉపాధ్యాయుల కొరకు**—ఐశ్వర్యమును గొప్పతనమును నీవలన కలుగును, నీవు సమస్తమును ఏలువాడవు, బలమును పరాక్రమమును నీ దానములు, హెచ్చించు వాడవును అందరికి బలము ఇచ్చువాడవును నీవే. **1 దినవృత్తాంతములు 29:12**

**పాఠశాలల కొరకు**

నేను యెహోవానై యున్నానని అన్యజనులు అనేకులు తెలిసి కొనునట్లు నేను ఘనత వహించి నన్ను పరిశుద్ధపరచుకొని వారి యెదుట నన్ను తెలియపరచుకొందును. **యెహెజ్కేలు 38:23**

**ప్రార్థించు తల్లులు**

యెహోవా అందరికి ఉపకారి ఆయన కనికరములు ఆయన సమస్త కార్యములమీద నున్నవి. యెహోవా, నీ క్రియలన్నియు నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నవి నీ భక్తులు నిన్ను సన్నుతించుదురు. ఆయన రాజ్య మహోన్నత ప్రభావమును ఆయన బలమును నరులకు తెలియజేయుటకై నీ భక్తులు నీ రాజ్యప్రభావమునుగూర్చి చెప్పుకొందురు నీ శౌర్యమునుగూర్చి పలుకుదురు **కీర్తనలు 145:9-12**

Moms in Prayer INTERNATIONAL
మామ్స్ ఇన్ ప్రేయర్